విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా
ఆదివారం 10 నవంబరు, 2024. 4 పేజీలు

స్పోర్ట్స్ కోటా పెంపుతో క్రీడలకు పూర్వ వైభవం

విశాలాంధ్ర - కొండాపురం :: రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించి జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకుంది. ముఖ్యమంత్రి ప్రకటించిన క్రీడా విధానం క్రీడాకారులకు ఆనందాన్ని కలిగిస్తుంది. రాబోవు నూతన క్రీడా విధానంలో భాగంగా ఇప్పటివరకు ఉద్యోగాల్లో క్రీడాకారులకు ఉన్న కోటాను 2 శాతం నుంచి 3 శాతానికి పెంచాలని నిర్ణయించారు. ఇది తమకు ఎంతో లాభం కలిగిస్తుందని క్రీడాకారులు సంతోషం వ్యక్తపరుస్తున్నారు. ఒలింపిక్స్, ఆసియా క్రీడలు, జాతీయ క్రీడల్లో పతకాలు సాధించిన వారికి, పాల్గొన్న వారికి క్రీడా ప్రోత్సాహకాలు భారీగా పెంచాలని నిర్ణయించడం పట్ల క్రీడాకారులు హర్షం ప్రకటిస్తున్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న కొత్త

2

అక్రమార్కుల చెరలో ప్రభుత్వ కార్యాలయాలు

ప్రేక్షక పాత్రలో పంచాయతీ కార్యదర్శి -తాళ్లపాలెంలో ఘటన

విశాలాంధ్ర- కావలి రూరల్: కావలి మండలంలో ప్రభుత్వ ఆస్తులు భద్రత కరువైంది. ముఖ్యంగా ప్రజలకు అనుసంధానంగా వ్యవహరించాల్సిన ప్రభుత్వ కార్యాలయలు అక్రమార్కుల చెరలో ఉన్నాయి. కావలి

2లో

పూడికతీత పనులను డ్రోన్ కెమెరాతో చిత్రీకరించాలి: మంత్రి నారాయణ

విశాలాంధ్ర-నెల్లూరు: ఇరిగేషన్ కాలువల్లో పూడికతీత పనులను డ్రోన్ కెమెరాతో చిత్రీకరించవలసిందిగా సంబంధిత అధికారులను రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో జిల్లా కలెక్టర్ ఆనంద్ తో కలసి ఇరిగేషన్, విద్యుత్ శాఖలపై మంత్రి నారాయణ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ, ఇరిగేషన్ కాలువల్లో పూడికతీత పనులకు ఇప్పటికే 50 కోట్ల నిధులు మంజూరయ్యాయని, రెండు రోజుల్లో టెండర్లు పూర్తిచేసి పనులు ప్రారంభిస్తామన్నారు. పనులు ప్రారంభించే ముందే డ్రోన్ కెమెరాతో వీడియో చిత్రీకరణ చేయవలసిందిగాను, అదేవిధంగా పనులు పూర్తయ్యాక మరల డ్రోన్ కెమెరాతో చిత్రీకరించవలసిందిగా సూచించారు. ఈ విధంగా అనవసర ఆరోపణలకు తావు లేకుండా పనిచేస్తామన్నారు. అలాగే తమ ప్రభుత్వం పూర్తి పారదర్శకంగా పనిచేస్తున్నదనటానికి డ్రోన్స్ కెమెరాలను వినియోగించడమే నిదర్శనమన్నారు. భవిష్యత్తులో అన్ని పనులకు డ్రోన్ కెమెరాలను ఉపయోగిస్తే నాణ్యత పెరుగుతుందని ముఖ్యమంత్రి తరచూ చెబుతారన్నారు. మంత్రి నారాయణ మార్కు పనితీరుకు నిదర్శనం.

24 గంటల్లోనే సమస్యకు పరిష్కారం

నిన్నటి ఐఏబి సమావేశంలో రైతులు , రైతు సంఘాల నాయకులు రైతులకు విద్యుత్తు 7 గంటలు మాత్రమే అందిస్తున్నారని, అదేవిధంగా కొన్ని ప్రాంతాల్లో ట్రాన్స్ఫార్మర్లు కాలిపోయాయని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయాలను పరిశీలించిన మంత్రి నారాయణ జిల్లా కలెక్టర్ తో కలసి ఇరిగేషన్, విద్యుత్ అధికారులతో సమావేశమై కూలంకషంగా చర్చించారు. సమస్య పరిష్కారం కోసం విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తోను, సెక్రటరీ విజయానంద్ తోను సమావేశం నుండే ఫోన్ ద్వారా విపులీకరించారు. వెనువెంటనే రేపటినుండి రైతులకు 9 గంటల విద్యుత్తుకు, అలాగే 200 ట్రాన్స్ఫార్మర్లు జిల్లాకి కేటాయించుటకు మంత్రి రవికుమార్ ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్ ఇ విజయన్ తెలుగు గంగ ప్రాజెక్టు ఎస్ ఇ వెంకట రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లాభాల బాటలో బంతి సాగు

తీర ప్రాంతంలో "బంతి" సాగుపై ఆసక్తి చూపుస్తున్న రైతన్నలు

విశాలాంధ్ర- కావలి రూరల్: అందమైన పూల తోటల సాగు రైతుల పాలిట వరంగా మారింది. పెట్టుబడి పెట్టిన పకృతి విపత్తులు సంభవించిన లాభాలు లేకపోయినా పెట్టిన పెట్టుబడి రావడంతో తీర ప్రాంతంలో ఉన్న రైతాంగం బంతి సాగుపై ఆసక్తి కనబరుస్తున్నారు. బంతి సాగు వెయ్యాలంటే ఆరుతడి నెలలు చాలా ముఖ్యం. తీర ప్రాంతంలో ఇసుక నెలలో బంతి సాగు చాలా అనుకూలంగా ఉంటుంది. అందువల్ల కావల మండలంలోని మామిళ్ల దరువు, పూల దరువు, ఓట్టూరు, నడింపల్లి గ్రామాల్లో ఈ బంతి సాగును సుమారు 70 మందికి పైనే రైతులు సాగు చేస్తున్నారు. ఒక ఎకరా బంతి సాగు చేయాలంటే 50000 పైనే ఖర్చు అవుతుంది. బంతి నారును కర్నూలు ప్రాంతంలో లభిస్తుంది. బంతి మొక్క ఒకటి మూడు రూపాయలు ఉంటుంది. ఒక ఎకరా కి 12 వేలు రూపాయలు సంబంధించిన నారు పోయాలి. సస్యరక్షణ చర్యలకు సుమారు 10 వేల రూపాయలకు పైగా అవుతుంది. కలుపు కూలీలకు 20 వేలకు పైనే అవుతుంది. మొత్తం మీద ఒక ఎకరా బంతి సాగు వేసుకోవాలంటే 50 వేల రూపాయలు పైనే ఖర్చు అవుతుంది. ఈ పంటకు ప్రధానంగా పచ్చ దోమ బెడద ఉంటుంది. వారానికి ఓసారి మందులు పిచికారి చేయాలి. లేదంటే పంట పూర్తిగా దెబ్బతింటుంది. ఈ బంతి పంట మూడు నెలలు కాల వ్యవధిలో కాపు కు వస్తుంది. కాపుకు వచ్చిన ప్రతి వారానికి ఒకసారి కోతకొస్తారు. నెల మొత్తం నాలుగు సార్లు కోతకొస్తారు. ఎకరానికి లక్ష రూపాయల వరకు డబ్బులు వస్తాయి. ఒక ఎకరాకి పెట్టుబడి 50, వేలు అయితే ఆదాయం మరో 50 వేలు రూపాయలు వస్తాయి. దీంతో మండలంలోని రైతాంగం బంతి సాగు వైపు ఆసక్తి చూపుతున్నారు. మార్కెట్లో పూల వ్యాపారస్తులు బంతి సాగు చేసే రైతుల దగ్గర కిలో 30 రూపాయలు చొప్పున కొంటారు. అదే కిలో బంతిపూలను మార్కెట్లో పూల వ్యాపారస్తులు వంద రూపాయలు పైనే అమ్ముకుంటారు. రైతుల కష్టం దళారుల పాలు అవుతుందని చెప్పటంలో ఇంతకన్నా నిదర్శనం ఏముంది. ఏది ఏమైనా బంతి పూల సాగు రైతన్నలపాలిట వరంగా మారింది అని చెప్పడంలో అతిశక్తి లేదని తెలుస్తుంది.

రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారు

: ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూవైసిపి నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించడం దూర్మార్గం అన్నారు. నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. నెల్లూరు డైకాస్ రోడ్డులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డితో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైఎస్ఆర్సిపి నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి నేతలు ఆంధ్రప్రదేశ్లో అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాదని రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ రాజ్యాంగ విలువలను అపహాస్యం చేస్తున్నారని అన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగంతో టిడిపి నేతలుప్రజల కోసం పోరాడుతున్న వైసిపి నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తూ.. వేధింపులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. వైఎస్ఆర్ కాంగ్రెస్పార్టీ నాయకులు, కార్యకర్తలపై టిడిపి నేతలు పెడుతున్న అక్రమ కేసులను ప్రజలు గమనిస్తున్నారని వారికి తగిన బుద్ధి చెప్తారని అన్నారు. అర్ధరాత్రి వైసీపీ కార్యకర్తల ఇళ్లల్లోకి చొరబడి అక్రమంగా అరెస్టు చేయడం చూస్తుంటే ఈ సమాజం ఎటు పోతుందోనన్న అభద్రతా భావం లోకి ప్రజలు వెళ్లిపోతున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీకి చెందిన వారుఇష్టా రాజ్యాంగా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతుంటేవారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అధికార పార్టీకి సంబంధించిన వారికి ఒక నీతివైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి చెందినవారికి మరో నీతి అమలు చేయడం సరికాదన్నారు. తెలుగుదేశం పార్టీ ఇలాంటి ధోరణినినే అవలంబిస్తే మాత్రం ప్రజలు శాశ్వతంగా ఆ పార్టీని దూరం పెడతారని తెలిపారు. నెల్లూరు జిల్లా విషయానికొస్తే జిల్లా ఎంతో శాంతియుతంగా ఉంటుందని అందరూ చెప్తారు. ఈ జిల్లాలో కూడా అధికారులు ఒకవైపునే పనిచేస్తుండడం సరికాదన్నారు. ఇదే దోరణిలో అధికారులు వ్యవహరిస్తే ఎన్నికలు త్వరలోనే వస్తాయని అప్పుడు వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత తప్పు చేసిన అధికారులు చట్టం నుంచి తప్పించుకోలేరని అన్నారు. ప్రభుత్వం తీరు మార్చుకొని. ప్రజలు ఎవరికి వారు శాంతియుతంగా జీవించే పరిస్థితులు తీసుకురావాలని సూచించారు.

యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ కి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: యాదవ కార్పొరేషన్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ చైర్మన్గా నియమితులైన నరసింహ యాదవ్కి కందుకూరు టిడిపి పట్టణ కార్యదర్శి ముచ్చు శ్రీనివాసుల యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా, సేవకుడిగా, సైనికుడిగా తను చేసిన సేవలను గుర్తించి అధిష్ఠానం అంత గొప్ప బాధ్యతను నరసింహ యాదవ్కి ఇవ్వడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్లోని యాదవుల అభివృద్ధి, సంక్షేమం కోసం సీఎం చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నదన్నారు. చైర్మన్గా ఎన్నికైన నరసింహ యాదవ్ రాష్ట్రంలోని యాదవుల సంక్షేమ కోసం కృషి చేయాలని కోరుతున్నట్టు ముచ్చు తెలిపారు. నరసింహ యాదవ్ని చైర్మన్గా ఎన్నిక చేయడం సంతోషకరమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

కాకానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

విశాలాంధ్ర -మనుబోలు: మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి నివాసంలో శనివారం అడ్వాన్స్ జన్మదినం సందర్భంగా ముందస్తు కేక్ కటింగ్ యువ నాయకుడు తుపాకుల గిరి, అనంతరం మంత్రికి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. తమ నాయకుడు మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు. మనుబోలు మండలంలో ప్రత్యేకంగా కాకాని జన్మదిన వేడుకలు పండుగ అభిమానులు జరుపుకోవడం విశేషం. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మాజీ రాష్ట్ర నెట్ కబ్ డైరెక్టర్ దాసరి భాస్కర్ గౌడ్ ,చలగల దయాకర్, గురివింద పూడి పార్థు ,రాజా ఉన్నారు.

విస్తృతంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు

విశాలాంధ్ర– కావలి రూరల్: కావలి అన్నగారి పాలెం పంచాయతీ నడింపల్లి గ్రామంలో శని వారం తెలుగుదేశం పార్టీ నాయకులు ఓగిరాల రాంబాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతంగా జరుగుతుంది. నడింపల్లి ఎస్టీ కాలనీలో సుమారు వందమందికి పైనే టిడిపి సభ్యత్వాలు నమోదు చేసి ఓగిరాల బ్రదర్స్ ముమ్మరంగా కృషి చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ఓగిరాల రాంబాబుకు అన్న ఓగిరాల సుధాకర్ అండగా నిలబడి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదులో కృషి చేస్తున్నారు. కావాలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు నమోదు చేయాలని తలెంచినట్లు ఓగిరాల సుధాకర్ తెలిపారు. కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ఉన్నంతవరకు ఆయనవంటే ఉంటామని ఓగిరాల బ్రదర్స్ తెలిపారు.

ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణి

విశాలాంధ్ర -కావలి: మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి తన జన్మదిన సందర్భంగా అనవసరమైన ఖర్చులు పెట్టవద్దని మీరు చేసే ఖర్చులు పేదవారికి వినియోగిం చండని తన అభిమానులకు తెలియజేయగా అదేవిధంగా. కావలి ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు పండ్లు బ్రెడ్లు పంచి తమ వితరణను చాటుకున్న విష్ణువర్ధన్ రెడ్డి అభిమానులు.

మాలకొండ ఆలయ హుండీ ఆదాయము రూ11.46.904లు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: మండలంలోని అయ్యవారిపల్లి పంచాయతీలో వెలసి ఉన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మి స్వామి మాలకొండకు రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు విచ్చేసి విశేష పూజలు అందుకున్నారు భక్తులు వివిధ రూపాలలో స్వామి వారి ఆదాయం రూ11.46.904లు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం పొడపాటి మాలకొండ ధర్మపత్ని రమణమ్మ స్వామివారి అన్నదాన కార్యక్రమానికి రూ 1,30,000లు విరాళంగాఇచ్చినట్లు శ్రీ మాల్యాద్రి లక్ష్మి స్వామి మాలకొండ ఆలయ డిప్యూటీ కమిషనర్ కె.వి. సాగర్ బాబు తెలియజేశారు.

కాలనీలలో కనీస సౌకర్యాలు కల్పించాలి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండల కేంద్రం లోని వడ్డెపాలెం లోఈరోజు సాయంత్రం సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ప్రజాపోరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్ పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ మేము అధికారంలోకి వస్తే కరెంట్ చార్జీలు పెంచబోమని చెప్పి, తక్షణం ట్రూ అప్ ఛార్జీలు పేరుతో 6400కోట్ల చంద్రబాబు ప్రభుత్వం ప్రజలపై వేసిందని, ఇవే కాక వచ్చే ఏడాది నుండి మరో 11 వేల కోట్ల రూపాయలు వేయటానికి సిద్ధపడుతుందని పేర్కొన్నారు. గతంలో స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించి, ఇప్పుడు స్మార్ట్ మీటర్లు బిగించే ప్రయత్నం చేయటం సరికాదన్నారు. ఉచిత ఇసుక హామీ ని అమలు చేయాలన్నారు. రోజువారి పెరుగుతున్న ధరలను అదుపు చేయాలని కోరారు. సామాన్య మధ్య తరగతి ప్రజలపై భారాలను పడకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. వడ్డె పాలెం లో మంచినీటి స్కీమ్ వినియోగంలోకి తెచ్చి ప్రతి ఇంటికి మంచినీళ్లు ఇవ్వాలని కోరారు. అడ్డ రోడ్లు నిర్మించాలని కోరారు. అదనపు కరెంటు బిల్లుల ను అదుపు చేయాలని కోరారు. ఈ సమస్యలపై ఈనెల 14న అధికారుల వద్దకు రాయబారం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఎస్ చెన్నకేశవులు, దార్ల మాధవరావు, ఎం లాజరు, స్థానికులు తమ్మిశెట్టినాగమ్మ,రాములమ్మ,యిర్ల కొండమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు

టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ న్యాయ సేవల దినోత్సవం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: స్థానిక టి.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల కందుకూరులోని నేషనల్ సర్వీస్ స్కీమ్ రాజకీయ శాస్త్ర విభాగం మరియు మహిళా సాధికారత విభాగాలు మరియు కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ సంయుక్త ఆధ్వర్యంలో "ఉచిత న్యాయ సహాయం" అనే ఇతివృత్తంతో 'జాతీయ న్యాయ సేవల దినోత్సవం' ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవికుమార్ అధ్యక్షత వహించగా, కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి చైర్మన్ ఏ. శోభారాణి ముఖ్య అతిథిగా, కందుకూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు చెనికల రమేష్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ జి.కోటేశ్వరరావు, కందుకూరు బార్ అసోసియేషన్ కార్యదర్శి పి.సంపత్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవి కుమార్ ప్రారంభ ఉపన్యాసంలో జాతీయ చట్ట సేవల దినోత్సవం యొక్క ప్రాముఖ్యత మరియు పౌరులకు అందుబాటులో ఉన్న ఉచిత న్యాయ సహాయం గురించి అవగాహన పెంచడంలో దాని పాత్రను వివరించారు. సీనియర్ సివిల్ జడ్జి ఏ. శోభారాణి ఉచిత చట్ట సహాయం యొక్క భావన మరియు పౌరులకు అందుబాటులో ఉన్న వివిధ చట్టపరమైన సేవల గురించి వివరించారు. చెనికల రమేష్ మాట్లాడుతూ చట్టపరమైన ప్రాతినిధ్యం యొక్క ప్రాముఖ్యత మరియు సేవలను అందించే న్యాయవాదుల నిబద్ధత గురించి విలువైన సమాచారాన్ని పంచుకున్నారు. పి. సంపత్ కుమార్ మాట్లాడుతూ ఏదైనా చట్టపరమైన సమస్య యొక్క ప్రారంభ దశలోనే చట్టపరమైన సలహా తీసుకోవడం ముఖ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులు మరియు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కోటపాటి నరేష్ రాజా, తెలుగు అధ్యాపకులు మరియు మహిళా సాధికార విభాగం కోఆర్డినేటర్ షేక్ షానాజ్ బేగం, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొని జయప్రదం చేశారు.

స్పోర్ట్స్ కోటా పెంపుతో క్రీడలకు పూర్వ వైభవం

(మొదటి పేజీ తరువాయి) విధానంతో క్రీడలకు పూర్వ వైభవం రానుందని క్రీడాకారులు భావిస్తున్నారు. ఈ విధానం క్రీడాకారుల్లో ఆత్మస్థైర్యం పెంచడమే కాక, పేద ,మధ్యతరగతి క్రీడాకారులకు ఊతమిస్తుంది. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తికరపరుస్తారని, రానున్న రోజుల్లో రాష్ట్రం నుంచి మరింత మంది క్రీడాకారులు అనేక పతకాలు సాధిస్తారని సీనియర్ ఉపాధ్యాయులు చల్లా చంద్రశేఖర్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

అక్రమార్కుల చెరలో ప్రభుత్వ కార్యాలయాలు

(మొదటి పేజీ తరువాయి) మండలం తాళ్లపాలెం పంచాయతీలో ఈ రౌడీధర్బార్ చోటుచేసుకుంది. గత పాలకులు యదేచ్ఛగా వ్యవహరించడంతో ప్రభుత్వ ఆస్తులు అక్రమాకులకు పరంగా మారింది. ఏకంగా ప్రభుత్వ పంచాయతీ కార్యాలయాన్ని ఆక్రమించుకొని చుట్టూ ప్రహరీ కట్టి పంచాయతీ కార్యదర్శికి సవాల్ విసిరారు. మీకు దమ్ముంటే దిక్కున్నలకు చెప్పుకోండి.. ఈయాస్తి మా వారసత్వంగా వస్తుంది.. ప్రభుత్వానికి మేము అప్పనంగా ఇవ్వడం జరిగింది. తరువాత మాకు అవసరమైనప్పుడు ఇచ్చిన ఆ స్థలాన్ని తిరిగి తీసుకుందామని హుకుం జారీ చేసి అక్రమార్కులు బరితెగిస్తున్నారు.

పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే

విశాలాంధ్ర -కావలి: కావలి శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి శుక్రవారం రాత్రి పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.తెలుగుదేశం పార్టీ నాయకులు పోతుగంటి శ్రీకాంత్ - అలేఖ్య దంపతుల కుమారుడు నిశ్చితార్థ వేడుక నెల్లూరు లోని కెపిఆర్ గ్రాండ్ లో శుక్రవారం రాత్రి జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి శాసన సభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి నెల్లూరుకు చెందిన సిద్దారెడ్డి శ్రీనివాసుల రెడ్డి - భవాని దంపతుల కుమారుడు లక్ష్మీ స్వరూప్ రెడ్డి వివాహ రిసెప్షన్ కార్యక్రమం నెల్లూరు లోని పావని గార్డెన్స్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి శాసన సభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. హైదరాబాద్ కు చెందిన పుచ్చలపల్లి శ్రీనివాసు రెడ్డి - సంధ్య దంపతుల కుమారుడు అభినవరెడ్డి వివాహ రిసెప్షన్ నెల్లూరు లోని పిఎస్ఆర్ కన్వెన్షన్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి శాసన సభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.కావలి పట్టణానికి చెందిన యేల్చూరి వెంకటేశ్వర్లు - ధనలక్ష్మి దంపతుల కుమార్తె లక్ష్మి పవిత్ర వివాహం కావలి పట్టణంలోని బృందావనం కాలనీ కల్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి శాసన సభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ప్రజాసమస్యలపై పోరుబాట

విశాలాంధ్ర–బిట్రగుంట: కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు హద్దుఅదుపు లేకుండా పెంచుతున్న ధరలు ప్రజలకు పెను భారమై, సామాన్య మధ్య తరగతి జీవితాలు దుర్భరమవు తున్నాయని వాటి నియంత్రణకు పెద్దఎత్తున ఉద్యమాలు చేయవలసిన అవసరం ఉందని సిపిఎం కేంద్ర కమిటీ ఇచ్చినపిలుపుమేరకు ఈ నెల 8వతేదీ నుండి 14వతేదీ వరకుఅన్ని జిల్లాల కలెక్టరు మరియు, తాసిల్దార్ కార్యాలయాల వద్ద ప్రజా సమస్యలపై ప్రజాపోరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బోగోలుమండలం సిపిఎం మండల శాఖ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈమేరకుబోగోలు మేజరు పంచాయతీలోని పలు ప్రాంతాలలో, కరపత్రాలు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు తాళ్లూరు మాల్యాద్రి, సిపిఎంనాయకులు తుమ్మలవెంకయ్య, పోతలరమేష్, పొట్లూరిసీనయ్య తదితరులు పాల్గొన్నారు.

జొన్నవాడను సందర్శించిన శ్రీకాకుళం వాసులు

విశాలాంధ్ర- బుచ్చిరెడ్డి పాలెం: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడ శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షి తాయి దేవస్థానాన్ని శ్రీకాకుళం జిల్లాకు చెందిన కాశిన వెంకటేశ్వరరావు, రమణమ్మ దంపతులు తమ స్వీయ రచనగా జయహో శ్రీ జగజ్జనని అనే 108 పుస్తకాలు భక్తులకు వితరణ చేయాలని సంకల్పంతో ముందుగా శ్రీ కామాక్షితాయి అమ్మవారికి దాతలు గోత్రనామాలతో ప్రత్యేక పూజలు జరిపించి భక్తులకు పంపిణీ చేశారు. సప్తమాతృకలు, నవదుర్గలు, దశ మహా విద్యలకు గల చరిత్రలను, వారికి చెందిన 108 సుప్రసిద్ధమైన ఆలయాల విశేషాలను, వారి ఆరాధనా స్తోత్రాలను పొందుపరిచినట్లు దాతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చల్లా యానాదులకు నిత్యావసర వస్తువులు, బట్టలు వితరణ

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు లోని చల్లా యానాదులకు శనివారం గోనుపల్లి స్థానికులు పెంచలకోనలో వడ్డెర రాజులు అన్నదాన సత్రం ట్రస్ట్‌చైర్మన్ నీరజమ్మ, వాళ్ళ ట్రస్ట్ సభ్యులతో రాపూరు సాయి బాబా గుడి సమీపంలో వున్న చల్లా యానాదుల కుటుంబాలకు నిత్యవసర వస్తువులు, బట్టలు, వంట పాత్రలు రాపూరు మండల జన సేన వీర మహిళా అధ్యక్షురాలు కొండాపురం కస్తూరి అద్వార్యాన మండల జనసేన నాయకులతో కలసి పంపిణి చేసారు. ఈ సందర్బంగా కొండాపురం కస్తూరి మాట్లాడుతు ఇదేవిధంగా ప్రతి ఒక్కరు కూడా స్పందించి మానవత దృక్పథంతో వాళ్లకి కావాల్సిన గుడిసెలపైకి పట్టలు వాళ్లు పడుకునే దానికి సాపలు దుప్పట్లు సహాయం చేయాలన్నారు.

శ్రీ భగవాన్ వెంకయ్య స్వామికి పంచామృతాలతో అభిషేకం

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు చెర్లోపల్లి రైల్వే గేట్ సమీపాన ఉన్న శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి వారి యొక్క దేవస్థానం వద్ద కార్తీకమాసం రెండవ శనివారం పురస్కరించుకుని స్వామివారికి పంచామృతాలతో అభిషేకం, నూతన పట్టు వస్త్రాలను సమర్పించారు. మధ్యాహ్నం భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా చేవూరు రమేష్ ,రమ్య వ్యవహరించారు. అర్చకులు శ్రీనివాసులు శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి వారికి విశ్వనాథ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు.

వీధి లైట్లు వెలగక ఇక్కట్లు

విశాలాంధ్ర- కొండాపురం: మండల కేంద్రమైన కొండాపురం లోని స్థానిక బస్టాండ్ సెంటర్ ఎస్సీ కాలనీ .ఎస్టి కాలనీ అలాగే మండలంలోని అన్ని పంచాయతీలలో వీధిలైట్లు ఏర్పాటు చేశారు. కానీ అవి వెలిగించాలన్న ఆలోచన పంచాయతీ సర్పంచ్ కానీ పంచాయతీ సెక్రటరీలుగాని ఆలోచించ కపోవడం గమనార్ధం. ఇది ఎలా ఉంటే రాత్రి వేళలో చీకట్లో గ్రామ సింహాలు, విష సర్పాలతో పలు గ్రామాలలో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయంపై పగలే వెన్నెల అనే చందానంగా రాత్రి పగలు తేడా లేకుండా దీపాలు వెలుగుతూనే ఉన్నాయి. అవి ఆపాలని ఆలోచన అక్కడ ఉన్న సిబ్బందికి గాని అధికారులు కానీ పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా మండల స్థాయి ఉన్నత స్థాయి అధికారులు చొరవ తీసుకొని మండలంలోని అన్ని పంచాయతీగ్రామాలలో గ్రామాల్లో వీధిలైట్లు వెలిగేలా చూడాలని మండల ప్రజలు కోరారు.

రైతులకు అందుబాటులో విత్తనాలు

విశాలాంధ్ర-ముత్తుకూరు: మండలంలోని రైతులు వారు మళ్లు పో సుకునేందుకు రైతు సేవా కేంద్రాలలో సిద్ధంగా ఉంచినట్టు ఇందుకూరుపేట వ్యవసాయ సహాయ సంచాలకులు రాజ్ కుమార్ తెలిపారు. ఇందుకూరుపేట సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్ కుమార్,వ్యవసాయ అధికారి జోత్స్నా రాణితో కలిసి ముత్తుకూరు మండలంలోని రైతు సేవా కేంద్రాలైన దొరుపాలెం, ముత్తుకూరు వన్ తనిఖీ చేయడమైనది. ఈ సందర్భంగా వరి విత్తనాలు రైతులకు పంపిణీ చేశారు. రైతులు వరి విత్తనాలు కావలసినవారు ఇందుకూరుపేట,తోటపల్లి గూడూరు,ముత్తుకూరు మండలాల వ్యవసాయ అధికారులను కలిసినట్లైతే రైతులకు విత్తనాలు రాయితీలో ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈసారి ఎరువులు ముఖ్యంగా ప్రాథమిక వ్యవసాయ సొసైటీల ద్వారా పంపిణీ చేయబడతాయన్న రు. రైతు సేవ కేంద్రాల ద్వారా చేయబడవున్నారు.

ప్రజల జీవన స్థితిగతులు మారటానికి ఉచిత ఇసుక విధానం : నారాయణ

విశాలాంధ్ర-నెల్లూరు: రాష్ట్ర ప్రజల జీవన స్థితిగతులు మారటానికి ఉచిత ఇసుక విధానం ఎంతగానో తోడ్పడుతుందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. శనివారం నెల్లూరులోని భగత్ సింగ్ కాలనీ, దీన్ దయాళ్ నగర్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన ఇసుక రీచ్ లను అధికారులతో కలసి పరిశీలించి అక్కడ ఉన్న కార్మికులతో మంత్రి నారాయణ ముచ్చటించి, వారి స్థితిగతులు తెల్సుకుని, వారితో కలసి పారతో ఇసుక తీసి వారి శ్రమలో భాగమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి తీసుకువచ్చిన ఉచిత ఇసుక విధానంతో రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులకు ఉపాధి దొరికిందన్నారు. నిర్మాణ రంగం ఉపందుకుంటే, దానిమీద ఆధారపడిన వివిధ రకాలైన కార్మికులకు నిరంతర పని ఉంటుందన్నారు. దాంతో వారి ఆర్థిక స్థితి మెరుగుపడటమే కాకుండా రాష్ట్రం ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు దోహదపడుతుందన్నారు. ప్రతి ఒక్కరికి పని కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రస్తుతం ట్రాక్టర్ ఇసుక 1100/- లకు చేరిందని, ఇసుక ను మరింత అందుబాటులోకి తీసుకువచ్చి 900/- లకు చేరే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒకదాని తర్వాత ఒకటి అన్నీ నెరవేరుస్తామన్నారు. ఇసుకను దొంగ దారిలో ఇతర రాష్ట్రాలకు తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని దీనిపై ఇప్పటికే ముఖ్యమంత్రి అందరు ఎస్పీలకు తగు ఆదేశాలు ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట నెల్లూరు ఆర్డీవో అనూష , ఇతర అధికారులు, నాయకులు ఉన్నారు.

బిల్లులులేని మొబైల్ ఫోన్లను కొనవద్దు: ఎస్సై

విశాలాంధ్ర- బిట్రగుంట: స్నేహితుల వద్ద గాని, గుర్తు తెలియని వ్యక్తుల వద్దగాని మొబైల్ ఫోన్ కొనుగోలు చేయవద్దని సరైన పత్రాలు (బిల్లు), చార్జర్ లేకుండా ఎటువంటి మొబైల్ ఫోను తక్కువ ధరకు వస్తుందని ఆశపడి కొనుగోలు చేసి కష్టాలపాలు కొనద్దని ఎస్సై బోద్యానాయక్ సూచించారు. బిల్లులు లేని మొబైల్ దొంగతనంచేసి తక్కువ ధరలకు అమాయక ప్రజలకి అమ్మి సొమ్ము చేసుకునే కొందరు కేటుగాళ్లబారిన పడితే సొమ్ము పోగొట్టుకోవడంతో పాటు జైలు పాలవుతారని హెచ్చరించారు. ఎవరైనా బిల్లులులేని సెల్ ఫోన్లు, సరైన పత్రాలులేని వాహనాలు అమ్ముతున్నట్లు మీ దృష్టికి వస్తే స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాల్సిందిగా కోరారు.

ఆంజనేయుస్వామి ఆలయ ఐదవ వార్షికోత్సవం

విశాలాంధ్ర- ముత్తుకూరు: మండలంలోని బ్రహ్మదేవం పంచాయతీ కేంద్రం హనుమాన్ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన శ్రి అభయ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ఏర్పాటుచేసి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా వార్షికోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రత్యేక పూజలు, ప్రత్యేక అలంకరణ, కోలాటాల నృత్యాలు, గ్రామోత్సవం, రాత్రి ప్రజలు సైతం చేశారు. ఈ సందర్భంగా మతాల, కులాలకు అతీతంగా గ్రామంలోని అన్ని వర్గాలు కలిసికార్యక్రమాన్ని నిర్వహించారు.

పేదలకు రేషన్ పంపిణీ చేసిన ఐఎఫ్‌సి ఫౌండేషన్

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: కందుకూరు పట్టణంలో గత కొన్ని సంవత్సరాలుగా కుల,మతాల కతీతంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తూ వస్తున్న పేదవారికి నెలవారి రేషన్ పంపిణీ కార్యక్రమం ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ ఫౌండర్ సెక్రటరీ షంషేర్ కుమార్తె షైక్ షహబాజ్‌కి ఉద్యోగం వచ్చి మొదటి జీతం తీసుకున్న శుభ సందర్భంగా, జీతంలో నుండి కొంత డబ్బులతో పేదవారికి ఏదో ఒక మంచి కార్యం చేయాలనే ఆలోచనతో తండ్రికి అందచేయగా ఆ డబ్బులతో ఐఎఫ్‌సి ఫౌండేషన్ ఈ రోజు వితంతువు, వృద్ధురాలురైన వారికి రేషన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. చిన్న వయసులోనే సేవా దృక్పథంతో ఆలోచించిన షహాబాజ్‌ని ఫౌండేషన్ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సెక్రటరీ షంషేర్, ట్రజరర్ హఫీజ్, షంషూద్దీన్ పాల్గొన్నారు.

టివిఎస్ కంపెనీకి 50 మంది

ప్రకాశం విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: రెండు లక్షల నలభై వేల రూపాయల వార్షిక వేతనంతో 50 మంది ఫైనల్ ఇయర్ విద్యార్థులు ,టి విఎస్, బ్రేక్స్ ఇండియా లిమిటెడ్‌కి ఎంపికైనట్లు ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ టెక్నికల్ డైరెక్టర్ డా .కె. విజయ్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం కంపెనీ ,హెచ్ ఆర్ ,రాజమోహన్ కాలేజీలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో 64 మంది విద్యార్థులు హాజరుకాగా 50 మంది ఉద్యోగార్థులుగా నిర్ణయించారని డా. విజయ్ తెలిపారు. డిసెంబర్ నెలాఖరులోగా ఎంపికైన వారు చెన్నైలోని, టివిఎస్ కంపెనీలో జాయిన్ కావలసి ఉంటుందని రాజమోహన్ పేర్కొన్నారు. డిగ్రీ వచ్చేవరకు నెలకు 14 వేల వేతనంతో పాటు ఉచిత రవాణా వసతి కల్పిస్తుందన్నారు. డిగ్రీ కంపెనీకి అందించగానే ఏడాదికి రెండు లక్షల వేతనానికి ప్రమోట్ చేస్తామని హెచ్ ఆర్, వెల్లడించారు. ప్రముఖ కార్పొరేట్ కంపెనీకి ఒకేసారి 50 మంది ఎంపిక కావడం కాలేజీ విద్యార్థుల సమర్థతకు తార్కానమని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య హర్షం వ్యక్తం చేసారు. ఇంటర్వ్యూ కార్యకలాపాలను కాలేజీ అకాడమిక్ ఇంచార్జ్ ఎస్ ఎం.మీరావలి, మెకానికల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కే. కోటయ్య ప్లేస్మెంట్ కార్యాలయ ఇంచార్జ్ సుమలతలు పర్యవేక్షించారు.

శివనామ స్మరణతో మార్మోగిన శివాలయాలు

విశాలాంధ్ర- వరికుంటపాడు: కార్తీక మాసం శ్రవణా నక్షత్రం కోటి సోమవారం సందర్భంగా శివాలయాలలో మహిళలు తెల్లవారుజామున దీపాలు వెలిగించి హర హర మహాదేవ శంభో శంకర అంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రమైన వరికుంటపాడు లోని శివాలయం వద్ద అర్చకులు హరి స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు తెల్లవారుజామున తలంటు స్నానం చేసి ఆలయం వద్ద దీపాలు పెట్టి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారికి కాయ కర్పూరాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు ఆలయం వద్దకు వచ్చిన భక్తులను గోత్రనామాలతో పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థప్రసాదాలను పంచిపెట్టారు.

లక్ష్మీనరసింహ స్వామి వార్ల కళ్యాణం

విశాలాంధ్ర-రాపూరు: పెంచలకోన క్షేత్రం నందు శనివారం సందర్భంగా ఉదయం గం.4 స్వామి వారికి అభి షేకం,గం.10.30.కి శ్రీవార్లకు కళ్యాణోత్సవం మరియు సాయంత్రం గం5. 30. లకు చెంచులక్ష్మీ, ఆదిలక్ష్మి సమేత నరసింహ స్వామి వారి కి తిరుచ్చి పల్లకి సేవ ప్రధానార్చకులు, వేదపండితుల మంత్రోచ్చరణలతో మంగళ వాయిద్య, గిరిజనుల వాయిద్య నడుమ సహస్రధీపాలం కరణ సేవ వైభవంగా నిర్వహించారు. భక్తులకు ఎటు వంటి లోటుపాట్లు లేకుండా క్యూలైన్ల ఏర్పాట్లు, మంచి నీరు సరఫరా, అన్నదానం మొదలగు కార్యక్రమాలు ఉప కమిషనర్ మరియు కార్య నిర్వహణాధికారి పోరెడ్డి శ్రీనివాసు ల రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించారు.

17న శ్రీశారద పీఠాధిపతి బిట్రగుంటకు రాక



విశాలాంధ్ర-బిట్రగుంట: కర్ణాటకరాష్ట్రం శృంగేరిలోని శ్రీ శారదపీఠాధిపతి శ్రీ శ్రీ విధుశేఖర భారతి ఈనెల 17వ తేదీ బోగోలు మండలంలోని కొండ బిట్రగుంట బిలకూట క్షేత్రానికి వస్తున్నట్లు కావలి శాసనసభ్యుడు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి కార్యాలయం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సహకారంతో కావలి శాసన సభ్యుని ఆధ్వర్యంలో శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయప్రాకారం, గాలిగోపురం నిర్మాణాలకు విధుశేఖర భారతి శంకుస్థాపన చేస్తారన్నారు. అశేష జనసందోహం మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించే పై కార్యక్రమానికి చుట్టు పక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా వారు కోరారు.

ఆర్ఎస్ఆర్‌లో పీహెచ్‌డి గ్రహీతకు సన్మానం

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలం కడనూతల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ డిపార్ట్మెంట్లో అధ్యాపకురాలుగా పనిచేస్తున్న పి. బృందావనికి జేఎన్టీయూఏ అనంతపురం యూనివర్సిటీ వారు పీహెచ్‌డి అవార్డు చేసినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జెఎన్టియు యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డి. విష్ణు వర్ధన్ సూపర్ విజన్లో "ఆప్టిమైజేషన్ ఆఫ్ పవర్ అండ్ ఏరియా ఎఫిషియన్ట్ ఈఈ జీ సిగ్నల్ ఆక్విజి షన్ సిస్టం" మీద థీసిస్ సమర్పించగా యూనివర్సిటీ వారు పిహెచ్‌డి డిగ్రీని ప్రధానం చేశారని తెలిపారు. కళాశాల యాజమాన్యం తరఫున శనివారం సాయంత్రం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆర్ వి రమణారెడ్డి వైస్ ప్రిన్సిపల్ వి.సునీల్ రెడ్డి అన్ని విభాగాల అధిపతులు అధ్యాపకులు తదితరులు పాల్గొని ఘనంగా సన్మానించారని తెలిపారు.

అదానీ కృష్ణపట్నం పోర్ట్‌కు సస్టనెన్స్ ఆర్గనైజేషన్ అవార్డు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: క్వాలిటీ సర్కిల్ ఆఫ్ ఫోరం ఆఫ్ ఇండియా తిరుపతి వారి ఆధ్వర్యంలో శనివారం ఆదాని కృష్ణపట్నం పోర్టుకు సస్టైన్స్ ఆర్గనైజేషన్ అవార్డును పోర్టు సీఈఓ జగదీష్ పటేల్‌కు తిరుపతిలో అందించారు. నాణ్యమైన కాన్సెప్ట్‌లపై 10వ వార్షిక కన్వెన్షన్ సమావేశంలో మాజీ మంత్రి గల్లా అరుణ కుమారి అదాని కృష్ణపట్నం పోర్టుకు ప్రతిష్టాత్మకమైన అవార్డును అందజేసారు. నాణ్యమైన సంస్కృతిని ప్రోత్సహించడం తో పాటు కొనసాగించడం నిరంతర అభివృద్ధిని కొనసాగించడం ఎకెపిఎల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జగదీష్ పటేల్ నేతృత్వంలోని బృందానికి ఈ అవార్డును అందించారు. హెడ్ మార్కెటింగ్ (డ్రై కార్గో) సిద్ధార్థ కుమార్ సారంగి డిప్యూటీ జనరల్ మేనేజర్ (ప్రాజెక్ట్స్) వివేక్ నారాయణన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే ఆదాని కృష్ణపట్నం పోర్టు గోల్డెన్ కేటగిరీలో నాలుగు కైజెన్, రెండు క్వాలిటీ కంట్రోల్ అవార్డులను కూడా అందుకుంది. అవార్డు రావడం పట్ల పలువురు ఆనందం వ్యక్తం చేశారు.

వైభవంగా రుద్రహెూమం,ఆకుపూజ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు :నెల్లూరు నగరంలోని విఆర్.సి మైదానం వేదికగా నిర్వహిస్తున్న కార్తీక మాస లక్ష దీపోత్సవం కార్యక్రమంలో భాగంగా రెండో రోజు విశేష రుద్రహెూమం, ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక ఆకుపూజ నిర్వహించారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి, వేమిరెడ్డి కోటారెడ్డిలకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గోపూజ నిర్వహించారు. అనంతరం యాగశాలలో వేద పడింతుల మంత్రోచ్ఛరణల మధ్య విశేష రుద్రహెూమం నిర్వహించారు. అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఆంజనేయస్వామి వారికి 108 దంపతులచే ప్రధాన అర్చకులు పవన్ శర్మ నేతృత్వంలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిదంపతులు కోటారెడ్డి చేతుల మీదుగా ఆకుపూజ చేశారు. ఈ కార్యక్రమాల్లో కార్తీక మాస లక్ష దీపోత్సవ కమిటీ సభ్యులు భాస్కర్ శర్మ, ప్రభాకర్‌రావు, గంధం సునీల్, విజయసారధి, తదితరులు పాల్గొన్నారు.

పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలి:మంత్రినారాయణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో ఆస్తి పన్నులు, కుళాయి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని రాష్ట్ర పురపాలక, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అధికారులు ఆదేశించారు. నెల్లూరు నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ సెంటర్లో కమిషనర్ సూర్యతేజతో కలిసి మంత్రి నారాయణ పలు అంశాలపై మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ నగరపాలక సంస్థ ఆదాయాన్ని పెంచేందుకు రెవెన్యూ వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. తద్వారా నగరంలో మరిన్ని అభివృద్ధిపనులు చేపట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఆస్తి పన్నులు,కుళాయి పన్నుల మొండి బకాయిలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. రూరల్, సిటీ పరిధిలో గుంతల రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా అన్ని గుంతలను త్వరగా మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. నగరంలో అనధికారికంగా 7000 కి పైగా కొళాయి కనెక్షన్లు ఉన్నాయని, వీటిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ స్థలాల్లో, ఆక్రమిత స్థలాల్లో ఇళ్లను నిర్మించుకునే లబ్ధిదారులకు అవగాహన కల్పించి వారి నుంచి నుంచి కూడా కుళాయి పన్నులు వసూలు చేయాలని సూచించారు. అనంతరం నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై మంత్రి నారాయణ అధికారులతో చర్చించారు.ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ ఓబులేసు నందన్, డిప్యూటీ కమిషనర్, చెన్నుడు మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు రామ్మోహన్, జానీ తదితరులు పాల్గొన్నారు.

కుంభాభిషేకం కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే

విశాలాంధ్ర -కావలి: కావలి పట్టణం జనతాపేటలోని శ్రీశ్రీశ్రీ సీతారామ చంద్ర దేవస్థానం లో నిర్వహించిన మహా కుంభాభిషేకం కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. ఆలయానికి చేసిన ఎమ్మెల్యేకి పూర్ణ కుంభంతో వేద పండితులు స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అందరికీ ఆరాధ్యుడు శ్రీరాముడు అని కొనియా డారు. కావలి నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే కోరుకున్నారు.

లోక్ అదాలత్‌పై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర -కావలి: సత్వర న్యాయం కొరకు లోక్ అదాలత్ సేవలు వినియోగించు కోవాలని కావలి లోక్ ఆదాలత్ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి తెలిపారు. నవంబర్ 9 నేషనల్ లీగల్ సర్వీసెస్ డే సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టుకు రాని కేసులు పెండింగ్ కేసులు ఖర్చు, కాలయాపన లేకుండా అప్పీల్ లేని అంతిమ తీర్పును లోక్ అదాలత్‌లో ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉచిత న్యాయ సలహాలు, న్యాయ సహాయం నిరుపేదలకు అందజేస్తారని తెలిపారు. సత్వర న్యాయం కొరకు కక్షిదారులు నిరుపేదలు దీనిని వినియోగించుకోవాలని కోరారు.

వివాహ వేడుకలలో కావలి ఎమ్మెల్యే

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మండలం నాగుల వరానికి చెందిన తెలుగుదేశం నాయకుడు గుంపర్లపాటి రమేష్ - మానస దంపతుల కుమార్తె మనీషా నలుగు కార్యక్రమం నాగుల వరంలో శనివారం జరిగింది. ఈ వివాహ కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు. అనంతరం తెల్లగుంటలో అనారోగ్యానికి గురై ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న సనిగంటి వేణును పరామర్శించారు. పై కార్యక్రమంలో మండలపార్టికన్వీనర్ మాలెపాటి నాగేశ్వరావు, కండ్లగుంట మధుబాబు, చిలకపాటి వెంకటేశ్వర్లు, సుధాకర్ పాల్గొన్నారు.

విజ్ఞాన మార్పిడిని

ప్రోత్సహిస్తున్న అపోలో క్యాన్సర్ కాన్క్లేవ్

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : అపోలో క్యాన్సర్ సెంటర్స్, ముంబై శనివారం నిర్వహించిన అపోలో క్యాన్సర్ కాన్‌క్లేవ్ యొక్క 7వ ఎడిషన్‌కు 2,000 మందికి పైగా ఆంకాలజిస్ట్‌లు హాజరయ్యారు. వీరిలో 400 మంది ఫ్యాకల్టీతో పాటు ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ క్యాన్సర్ కేర్ నిపుణులు, పరిశోధకులు కూడా ఉన్నారు. సమకాలీన చికిత్సల నుండి ప్రెసిషన్ క్యాన్సర్ చికిత్సల వరకు అభివృద్ధి చెందుతున్న సాంకేతిక అంశాలను అన్వేషించటం, క్యాన్సర్ సంరక్షణలో తాజా పురోగతులు మరియు ఆవిష్కరణలను చర్చించడంపై ఈ కార్యక్రమం దృష్టి సారించింది. నవంబర్ 8 నుండి 10వ తేదీ వరకు జరిగిన ఈ సదస్సు, ఆరోగ్య సంరక్షణ నిపుణులు ప్యానెల్ చర్చలు, వర్క్‌షాప్‌లు, రీసెర్చ్ ప్రెజెంటేషన్‌లలో పాల్గొనడానికి శక్తివంతమైన వేదికను అందించింది. గుర్తింపు పొందిన మరియు అభివృద్ధి చెందుతున్న క్యాన్సర్ సంరక్షణ చికిత్సలు, నిర్వహణ వ్యూహాల గురించి కీలకోపన్యాసం పలు చర్చా కార్యక్రమాలు అమూల్యమైన పరిజ్ఞానం అందించాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థలోని ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ రీసెర్చ్ ఆన్ క్యాన్సర్ (ఐఏఆర్ సి) డైరెక్టర్ డాక్టర్ ఎలిసబెట్ వీడర్‌పాస్ మాట్లాడుతూ "ఐఏఆర్ సి యొక్క 2022 అంచనాలు వెల్లడించే దాని ప్రకారం, ప్రపంచ క్యాన్సర్ భారం 2022లో 20 మిలియన్ల కొత్త కేసుల నుండి 2050 నాటికి 35 మిలియన్లకు పెరుగునున్నాయి. అపోలో క్యాన్సర్ కాన్క్లేవ్ 2024 వంటి కార్యక్రమాలు స్థానిక నిపుణులలో అవగాహన పెంచేందుకు అమూల్యమైన వేదికను అందిస్తున్నాయి. ఐఏఆర్‌సి వద్ద, మా లక్ష్యం వీలైనంత తక్కువ మంది మాత్రమే క్యాన్సర్ బారిన పడ్డామని చెప్పేలా చేయటం. ఇలా జరగాలంటే, నివారణ మరియు ముందస్తుగా గుర్తించడంలో చురుకైన, నిరూపిత -ఆధారిత వ్యూహాలు అవసరం. అపోలో హాస్పిటల్స్ ఎంటర్‌ప్రైజ్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్‌పర్సన్ ప్రీతారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ ప్రమాణాలతో కూడిన ఆరోగ్య సంరక్షణను అందించాలనే లక్ష్యంతో అపోలో హాస్పిటల్స్ స్థాపించబడిందన్నారు. అనంతరం అపోలో హాస్పిటల్స్ ఎంటర్‌ప్రైజ్ లిమిటెడ్‌లో గ్రూప్ ఆంకాలజీ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ దినేష్ మాధవన్ మాట్లాడారు. ఈ కాన్క్లేవ్ లో బ్రెస్ట్, గైనకాలజీ, గ్యాస్ట్రోఇంటెస్టినల్, తల మరియు మెడ, యూరో-ఆంకాలజీ మరియు హెమటోలింఫోయిడ్ క్యాన్సర్‌లతో సహా ఆంకాలజీకి సంబంధించిన వివిధ విభాగాలను స్పృసిస్తూ విస్తృత శ్రేణి సెషన్‌లు ఉన్నాయి. కీలకోపన్యాసాలు, ఇంటరాక్టివ్ ప్యానెల్‌లు మరియు రియల్-టైమ్ కేస్ డిస్కషన్‌లతో, ఈ కార్యక్రమం క్యాన్సర్ కేర్‌లో సాంకేతికత మరియు ఖచ్చితమైన ఔషధం యొక్క పరివర్తన సామర్థ్యాన్ని హైలైట్ చేసింది. ఈ కాన్క్లేవ్ యొక్క ప్రధాన ప్రకటనలలో ఒకటి అపోలో యొక్క కొత్త బ్రెస్ట్ క్యాన్సర్ కేర్ మార్గదర్శకాలను పరిచయం చేయడం, ఇది భారతదేశం అంతటా రొమ్ము క్యాన్సర్ ఎలా నిర్వహించబడుతుందో పునర్నిర్వచించటానికి నిర్దేశించబడినదన్నారు.